Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:122
పేజిలు -8 వెల-రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 28, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కులం, మతం చూసి గుణం చూసి ఓటేయ్యండి




3లో..

# కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం

- దళితబంధుకు జైభీమ్ అంటారు
- అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మొద్దు
- గతపాలకులు రైతులకు రూపాయి ఇవ్వలేదు
- రైతుబంధుతో అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నాం
- కర్షకుల బాధలు తెలిసే రైతుబంధు తెచ్చా
- సీతారామా ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లాలో కరవు మాయం
- 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం
- పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



పాలేరు,అక్టోబరు 27(ఆర్ఎన్ఎ): పార్టీల వైఖరిని పరిశీలించి.. ప్రజలు ఓట్లు వేయాలని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మి ఓటు వేయొద్దని హితవు పలికారు. డబ్బు కట్టల అహంకారంతో వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారన్న ఆయన.. రైతు బంధు, కరెంట్ వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. తెలంగాణ కోసం 24 ఏళ్ల క్రితం గులాబీ జెండా ఎత్తానని బీఆర్?ఎస్? పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. పిడికెడు మందితో ఉద్యమం ప్రారంభించినప్పుడు కొందరు నవ్వారని గుర్తు చేసుకున్నారు. బక్క పలచని వ్యక్తి ఏం చేస్తారని అవహేళన చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఒక దశలో మోసం చేసిందని మిగతా 2లో..

# తెలంగాణలో గెలిస్తే బిసిని సిఎం చేస్తాం

- మాకు అధికారం అప్పగించండి.. చేసి చూపుతాం
- సూర్యాపేట సభలో కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడి



సూర్యాపేట,అక్టోబర్ 27 : మాకు అధికారం కట్టబెడితే బిసి వ్యక్తిని తెలంగాణ సిఎం చేస్తామని కేంద్రహోంమత్రి అమిత్ షా ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎంగా చేస్తామని అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేటలో బీజేపీ జనగర్జన సభ నిర్వహించింది. ఈ సభలో అమిత్ షా మాట్లాడుతూ..కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా? బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. బీజేపీని గెలిపిస్తే బీసీ నేతను సీఎం చేస్తాం. తెలంగాణకు బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు కుటుంబ రాజకీయాలే ముఖ్యం. కేటీఆర్‌ను సీఎం చేయడమే కేసీఆర్ లక్ష్యం. రాహుల్‌గాంధీను పీఎం చేయడమే సోనియా లక్ష్యం. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని అమిత్‌షా తెలిపారు. అందుకే తెలంగాణలో బీజేపీకి అధికారం ఇవ్వాలని, పార్టీ గెలిస్తే సీఎంగా బీసీ వ్యక్తిని నియమిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీలు ఏమయ్యాయని అమిత్ షా ప్రశ్నించారు. కుటుంబ పార్టీలు ఎప్పటికీ తెలంగాణను అభివృద్ధి చేయలేవని అన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలని కేసీఆర్ అనుకుంటున్నారని, రాహుల్ ను ప్రధానిని చేయాలని సోనియా అనుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితులు, పేదల వ్యతిరేక పార్టీ అని అన్నారు. పేద వారి కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా నెలకు 5 కిలోల చొప్పున ప్రతి వ్యక్తికి ఉచిత బియ్యం ఇస్తున్నామని అన్నారు. అయోధ్యలో రామజన్మభూమిలో రామ మందిరం నిర్మించాలా వద్దాఅని 550 ఏళ్ల నుంచి అక్కడ రామ మందిరం నిర్మించాలని పోరాడున్నాం. జనవరి నెలాఖరు నాటికి ఆ ఆలయంలో ప్రధాని మోదీ ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈసారి తెలంగాణలో బీజేపీని గెలిపిస్తారా? మళ్లీ ప్రధానిగా మోదీని గెలిపిస్తారా? కమలం గుర్తుకు ఓటేస్తారా? అందరూ రెండు చేతులు పైకెత్తి గట్టిగా చెప్పండి' అని అమిత్ షా తన ప్రసంగాన్ని ముగించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక రాజకీయ అజ్ఞాని అంటూ టీపీసీసీ చీఫ్ కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. నివురు గప్పిన నిప్పులా తెలంగాణ ప్రజలున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని రాహుల్ గాంధీ అంటున్నారని.. అసలు బీఆర్ఎస్‌కు బీ టీం కాంగ్రెసేనన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను కంట్రోల్ చేసేది ఓవైసీ అని పేర్కొన్నారు. అమ్ముడు పోయే పార్టీ కాంగ్రెస్ అని.. కొనుగోలు చేసే పార్టీ బీఆర్ఎస్ అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఒక మాఫియా చేతిలో బందీగా ఉందన్నారు. కుటుంబ, అవినీతి పాలన నుంచి తెలంగాణను విముక్తి కల్పిస్తామన్నారు. బీజేపీపై కారు కూతలు కూస్తే సంహించేది లేదన్నారు. రాహుల్ గాంధీకి తెలంగాణపై అవగాహన లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హస్తం గూటికి చేరిన రాజగోపాల్ రెడ్డి

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రవీందర్ రెడ్డి, సంతోష్ కుమార్



హైదరాబాద్,అక్టోబరు 27 భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి హస్తం గూటికి చేరారు. గురువారం రాత్రి కాంగ్రెస్ తెలంగాణ వ్యవ హారాల ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాజగోపాల్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం ఉదయమే ఢిల్లీ చేరుకున్న రాజగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి మధ్యాహ్నం ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిశారు. ఆయనతో సుమారు 40 నిమిషాల పాటు మంతనాలు సాగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేసే కాంగ్రెస్ అభ్య ర్థుల జాబితాపై ఆ పార్టీ అధిష్టానం ఢిల్లీలో కసరత్తు చేస్తున్న సమ యంలోనే ఈ ముగ్గురు నేతలు ఢిల్లీలో అధిష్టానం పెద్దలతో సమావే శాలు నిర్వహించారు. అయితే తాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పోటీ చేస్తున్న గజ్వేల్ నుంచి పోటీ చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నానంటూ రాజగోపాల్ రెడ్డి చెప్పినట్టు తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పినట్టు సమాచారం. కేసీ వేణుగోపాల్‌తో పాటు మరికొందరు పార్టీ పెద్దలను ముగ్గురు నేతలు భేటీ అయ్యారు. గురువారం రాత్రి గం. 9.30 సమయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు.

# అధికారం శాశ్వతంకాదు..

- ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటే
- ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబరు 27 : కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం శాశ్వతం కాదని.. ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370ని తొలగించిన చరిత్ర నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చింది మోదీ సర్కార్ అని గుర్తు చేశారు. పాక్ ఐఎస్ఐ ద్వారా రూ.లక్షల కోట్లు భారత్‌లో చలామణి అయ్యేదని.. కానీ అక్రమ చలామణి కట్టడికి పెద్ద నోట్లు రద్దు చేసిన చరిత్ర బీజేపీదేనని పేర్కొన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. భవిష్యత్‌లో పార్టీలోకి భారీగా చేరికలుంటాయని కిషన్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలంతా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. పోరాటాలు, ఉద్యమాలు చేసిన తర్వాత కూడా.. తెలంగాణ మాఫియా చేతుల్లో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారని తెలిపారు. బీజేపీపై కొంత మంది కారు కూతలు కూస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేద్దామని కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దామని.. కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి.. బీఆర్ఎస్ బీ టీమ్‌గా ఉందని ఆరోపించారు. హస్తం పార్టీ, భారత్ రాష్ట్ర సమితి రెండు పార్టీలకు.. ఏ టీమ్ ఎంఐఎం పార్టీ అని విమర్శించారు. బీజేపీ తెలంగాణ ప్రజల టీమ్ అని అన్నారు. అధికారం శాశ్వతం కాదని.. ప్రతిపక్షంలో కూర్చోవడానికి తాము సిద్ధమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 తొలగించిన చరిత్ర మోదీ ప్రభుత్వానిది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చింది మోదీ ప్రభుత్వం. పాక్ ఐఎస్ఐ ద్వారా రూ.లక్షల కోట్లు భారత్‌లో చలామణి అయ్యేది. అక్రమ చలామణి కట్టడికి పెద్ద నోట్లు రద్దు చేసిన చరిత్ర బీజేపీది. బీజేపీ కార్యకర్తలంతా ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేద్దాం. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దాం. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు అందరూ కలిసి పని చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## కెసిఆర్ పాలనలో రైతాంగం ఎంతో ధైర్యం వినోద్‌కుమార్



3లో..

## కెసిఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

3లో..

## ప్రజానాడి



# కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ

- రైతుబంధుపై ఇసికి ఫిర్యాదు దుర్మార్గం
- రైతులు ఓట్లు వేయరనే ఇలాంటి చర్యలు
- ఈ ఎన్నికల్లో వారికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం
- ఇసికి ఫిర్యాదుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి



వరంగల్,అక్టోబర్ 27 : రైతులకు కాంగ్రెస్ వ్యతిరేకమని మరోమారు రుజువయ్యిందని, ఇవాళ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మూడుగంటల కరెంట్ చాలన్నోళ్లు ఇప్పుడు, రైతుబంధు ఆపాలని చేస్తున్న ప్రయత్నాలు ఆ పార్టీ నిజస్వరూపాన్ని మరోమారు బయటపెట్టిందని అన్నారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉండి నీళ్లు ఇవ్వకపోయినా నీటి తీరువా వసూలు చేశారు. పండిన పంటలను కొనలేదు. మోటార్లు కాలే పరిస్థితి. పాములు, తేళ్లు కుట్టి చనిపోయిన పరిస్థితి. ఇవాళ ఆ పరిస్థితి లేదు. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సాగునీటి సౌకర్యం అందించాం. పండిన పంట కొంటున్నాం. రైతును రాజు చేశాం. ఈ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి మిగతా 2లో..

# మంచి ఎప్పటికైనా నిలుస్తుంది

- నిజం తప్పక గెలుస్తుంది
- అంబేడ్కర్ రాసిన రాజ్యాంగమే మన దేశాన్ని నడిపిస్తోంది
- వాళ్లది ధనబలం.. మనది ప్రజాబలం
- వైసీపీ ప్రభుత్వం పని అయిపోయింది..!
- టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



విజయవాడ,అక్టోబర్27 : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధనబలం, తెలుగుదేశం పార్టీది ప్రజాబలం.. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం పని అయిపోతుందన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. శ్రీకాళహస్తిలో నిజం గెలవాలి కార్యక్రమంలో భువనేశ్వరి ప్రసంగిస్తూ.. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఆత్మగౌరవం, చంద్రబాబు ఆత్మవిశ్వాసం తెచ్చారన్నారు.. 49 రోజులుగా చంద్రబాబును జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు..చంద్రబాబు నాయుడు అవినీతి చేశారని ప్రజలు నమ్మడం లేదన్న ఆమె.. పరిశ్రమలు ఏర్పాటు చేయటం తప్పా..? అమరావతి రాజధాని నిర్మించడం తప్పా? పోలవరం కట్టడం తప్పా..? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇక, ఏపీ అంటే అరాచకం, అప్పుల రాష్ట్రం అంటూ సంచలన ఆరోపణలు చేశారు. మళ్లీ చంద్రబాబు బయటకు వచ్చి మరింత ఉత్సాహంగా ప్రజల కోసం పనిచేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.. రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యం అనే జోస్యం చెప్పారు నారా భువనేశ్వరి. అభివృద్ధికి పాటుపడటమేనా మిగతా 2లో..

# ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు రూ. పదివేల రూపాయలు అందజేత



జనగామ,అక్టోబర్27 : జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావునామినేషన్ ఖర్చులకు రాయపర్తి, తొర్రూరు, పెద్ద వంగర కుట్టు శిక్షణ ట్రైనర్లు 10 వేల రూపాయలు జమ చేసి ఇచ్చారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలన సంస్థ, ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఉచిత శిక్షణ కొనసాగుతున్నది. కాగా, శిక్షణ ఇచ్చిన ట్రైనర్లు తమ కృతజ్ఞతను చాటుకుంటూ, చందాల రూపంలో వేసుకొని ఆ మొత్తాన్ని మంత్రి ఎర్రబెల్లికి శుక్రవారం అందజేసి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలన : ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్,అక్టోబర్27 : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తు న్నారని, ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరో సారి బీఆర్ఎస్ ను ఆశీర్వది ంచాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఎన్నికల ప్రచా రానికి శ్రీకారం చుట్టారు. పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ..ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వృద్ధులను, మహిళలను ఆప్యా యంగా పలుకరిస్తూ..అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కేసీఆర్ మేనిఫెస్టోను వివరిస్తూ.. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ..ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఆలు లేదు చూలు లేదు..కొడుకు పేరు సొమలింగయ్య అన్నట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రైతు వ్యతిరేఖ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి బంగల్‌పేట్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.

# కమ్మలపై అంత చిన్నచూపా..? : రేణుకాచౌదరి



న్యూఢిల్లీ,అక్టోబర్27 : కాంగ్రెస్ టికెట్ల కేటాయి ంపుపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోన్న కమ్మ నాయకులకు తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. కమ్మ లీడర్లు అంటే అంత లోకువనా..? వారిని అంత తక్కువ అం చనా వేస్తున్నారా..? అని ప్రశ్నించారు. అంటే ఏదో పిల్లికి భిక్షం పెట్టినట్లు నాలుగు బిస్కెట్లు ఏసేస్తే కమ్మ నాయకులు ఊరుకుంటారా..? మీకు సీట్లు, ఆర్థికంగా కూడా చూసుకుంటామని ఇతర పార్టీలు ఆహ్వానిస్తున్నాయి. ఆ పని ఎందుకు కాంగ్రెస్ చేయలేకపోతుందని రేణుకా చౌదరి ప్రశ్నించారు. పార్టీ టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం జరగలేదని, బయట నుంచి వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని రేణుకా చౌదరి ఆరోపించారు. మొదటి జాబితాపై ఆమె అసంతృప్తితో ఉన్నారు. డబ్బున్న వాళ్లకు కాదు, దమ్మున్నవారికి టికెట్లు ఇవ్వాలన్నారు రేణుకా చౌదరి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కమ్మలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని.. కమ్మ కులాన్ని కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర, తెలంగాణ రాజకీయ పరిణామాల కారణంగా కమ్మ కులస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. కమ్మ కులస్తుల మనోభావాల్ని పరిగణలో తీసుకోవాలని హైకమాండ్‌ను కోరినట్లు రేణుకా చౌదరి తెలిపారు. అయితే ఎన్నికల డేట్ దగ్గరికి వచ్చే కొద్దీ కాంగ్రెస్‌ని వీడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటం.. ఈ నేపథ్యంలోనే రేణుక చౌదరి పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేయటం చర్చనీయాంశం అవుతుంది.

# కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కరెంట్ కష్టాలు : పద్మాదేవేందర్



మెదక్,అక్టోబర్ 27 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసా గుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెప్ పార్టీ నాయకులు మాయ మాటలతో ఓట్ల కోసం వస్తున్నారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మళ్లీ కాగ్రెస్ పార్టీకి ఓటెస్తే కరెంట్ కోతలతో రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేగతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుతం కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో మారు అవకాశం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి చాలా బాగున్నదని, పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.

# చుక్కలు చూపిస్తున్న ఉల్లి ధరలు

న్యూఢిల్లీ,అక్టోబర్27 : ధరలు పెరుగుతున్నాయి అనే మాట వినగానే సామాన్యుల గుండెలు గుబేల్ మంటున్నాయి. మొన్నటి మొన్న టమాట ధరలు ప్రజలకు చుక్కలు చూపించిన విషయం తెలిసిందే. టమాట పేరు తీయాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. కిలో టమాట ధర ఏకంగా రూ. 200 వరకు చేరింది. దీంతో టమాట కొనడమే ఆపేశారు. అయితే ఆ తర్వాత ధరలు మళ్లీ క్రమంగా తగ్గుముఖం పట్టాయి. అయితే ఇప్పుడు ఉల్లి కూడా ఇదే దారిలో వెళుతోంది. సాధార ణంగా ఉల్లి లేనిదే జిహ్వ తృప్తి చెందంటారు.. వంటకు ఉపయెగించే ఉల్లి అందరికి అవసరమైన నిత్యావసర వస్తువు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో ఈ ఉల్లి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత కొద్ది రోజులుగా నిత్యం ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. రిటైల్ మార్కెట్లో సైజుతో పనిలేకుండా ఉల్లి పాయల ధరలు కిలో రూ.60 నుంచి రూ.86 వరకు విక్రయిస్తున్నారు. ఇక సూపర్ మార్కెట్లు, ఇతర మాల్స్ లో అయితే కిలో నికరంగా రూ.90 వరకు పలుకుతుంది, రైతు బజారులు సైతం ప్రాంతాల వారిగా ఉల్లి ధరలు ఉంటున్నాయి.వీటిలోకిలోఉల్లిధర రూ38 నుంచి రూ.46 వరకు పలుకుతోంది. వినియోగదా రులకు ఇక్కడ కిలో నుంచి రెండు కిలోల వరకు పరిమితంగా ఇస్తున్నారు. కార్పోరేట్ వాణిజ్యరం గంలో వ్యాపార పరంగా డిమాండ్ ఉన్న చిన్న ఉల్లి ధరలు మధ్యతరగతి కుటుంబాల జీవనానికి తగినట్లుగానే కిలోరూ.100 వరకు పలుకుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో అక్టోబరు, నవంబరు నెలల నుంచి ఉల్లిధరలు పూర్తిగా వినియోగదారునికి అనుకూల రీతిలో ఉంటాయి. అయితే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వాతావరణ అననుకూల పరిస్థితుల కారణంగా లోడ్ దిగుబడి కాకపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. ఆంధ్రాకు ప్రధాన ఉల్లి ఉత్పత్తిదారుగా ఉన్న కర్నూలులో వాతావరణ అననుకూలత, దసరా సెలవుల ప్రభావం ఉందం టున్నారు. ఇక్కడనుంచి ఉల్లి ఎగుమతులు సరిగ్గా అవసర సమయంలో పండుగ సీజన్ లో ఆగడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మరో వారంలో ఉల్లిధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు అభిప్రా యపడుతున్నారు.

# కెసిఆర్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

## కాంగ్రెస్ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : హరీశ్‌రావు



ఇబ్రహీంపట్నం,అక్టోబర్27 : కేసీఆర్ అంటే ఒక నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకమని మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులపై పగపబట్టిందని విమర్శించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే మాటలు, మూటలు, ముఠాలు దుయ్యబట్టారు. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఏర్పాటుచేసిన ఇబ్రహింపట్నం బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి బూత్‌కమిటీ నాయకుల సమావేశానికి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో గెలువలేని అభ్యర్థులు కూడా నేనే సీఎం అంటున్నారని ఎద్దేవాచేశారు. ఆ పార్టీ నాయకులకు పదవుల మీద యాస తప్ప పనిమీద లేదని విమర్శించారు. చావునోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారని మంత్రి చెప్పారు. ఎవరెన్ని గిమ్మిక్కులు చేసినా కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని నమ్మకం వ్యక్తంచేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా కిషన్ రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు. ఇలాంటి నాయకులా కేసీఆర్‌కు పోటీ అని విమర్శించారు. కేసీఆర్‌కు పనితనం తప్పా.. పగతనం లేదని స్పష్టం చేశారు. రైతుబంధును సృష్టించిందే సీఎం కేసీఆర్ అని చెప్పారు. రైతుల దగ్గర పన్నులు వసూలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతుకే పెట్టుబడి ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని పండుగలా చేశామని తెలిపారు. పంటపెట్టుబడి సాయం కింద రూ.72 వేల కోట్లు ఇచ్చామన్నారు. కర్ణాటకలో రైతులకు 3 గంటలు కూడా కరెంటు రావడం లేదని చెప్పారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అందువల్ల మహిళలంతా ముఖ్యమంత్రి వైపే ఉన్నారని స్పష్టం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు ఇస్తూ తాగునీటి కష్టాలు తీర్చారన్నారు. తెలంగాణ ఆచరిస్తది.. దేశం అనుసరిస్తదని మంత్రి అన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కోటి కుటుంబాలకు కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. కేసీఆర్ బీమాతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి ధీమా అన్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులతకూ రూ.5 లక్షల బీమా కల్పిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 40 లక్షల కుటుంబాలకు రైతు బీమా వస్తున్నదని చెప్పారు. పార్టీ బూత్ కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలన్నారు. మంచికంటే చెడుకు వ్యాప్తి ఎక్కువని చెప్పారు. సోషల్ మీడియాలో గ్లోబల్ ప్రచారం జరుగుతున్నదని విమర్శించారు. తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలోనే తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పథకాలను కాపీ కొడుతున్నదని విమర్శించారు. వచ్చే ఐదేండ్లలో ఇబ్రహీంపట్నంకు సాగునీళ్లు తెస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు కష్టమే..!

## హుజూర్‌నగర్‌ను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్



హుజూర్‌నగర్,అక్టోబర్27 : కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటి హుజూర్ నగర్. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేయడంలో ఆ పార్టీ ప్రదర్శించే వైఖరినే ఉత్తమ్ అమలు చేశారు. 2009, 2014, 2018 వరుసగా మూడు ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఆయన.. 2019లో ఎంపీగా గెలిచి హస్తిన బాటపట్టారు. ఆపై జరిగిన ఉప ఎన్నికలో హుజూర్‌నగర్‌లో గులాబీ జెండా రెపరెపలాడింది. ఎంపీగా గెలిచిన ఉత్తమ్ రాజీనామాతో 2019లో ఉపఎన్నిక జరిగింది. ఆ పోరులో ఉత్తమ్ సతీమణి పద్మావతిపై బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి 43వేల పైచిలుకు మెజారిటీతో విక్టరీ సాధించారు. గులాబీ పార్టీ గెలుపుతో హుజూర్‌నగర్ పురోగతి మొదలైంది.ఉమ్మడి రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలూ పారిశుద్ధ్యం సమస్యతో సతమతమయ్యేవి. అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉండేది. ఎన్నికల వేళ ప్రజలకు భారీగా హామీలిచ్చే ఉత్తమ్..వాటిని అమలు చేయడంలో మాత్రం అంతే ఉత్సాహం కనబర్చే వారు కారని స్థానికుల మాట. పార్టీలో సీనియర్ నేతగా, మంత్రిగా పనిచేసిన అనుభవం నియోజకవర్గ పురోగతికి పనికిరాలేదని కాంగ్రెస్ మద్దతుదారులు సైతం విమర్శించేవారు. తన పలుకుబడితో ప్రజా సంక్షేమాన్ని పట్టాలెక్కిస్తే తమ ప్రాంతం రూపురేఖలు మారిపోయేవి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కేవలం ఏడువేల మెజారిటీతో గట్టెక్కడం, 2019 ఉప ఎన్నికలో పద్మావతి భారీ తేడాతో ఓడిపోవడమే ఉత్తమ్ పనితీరుకు నిదర్శనం. ఆయన చేపట్టిన అభివృద్ధి ఏపాటిదో దారులు లేని ఊళ్లే చెబుతాయి. నాలుగు సబ్‌స్టేషన్లు, రెండు పునరావాస కేంద్రాలు, డిగ్రీ కళాశాల మంజూరు ఇవ్వే విజయాలుగా కనిపిస్తాయి. ఓ దవాఖాన, షాదీఖాన తనను మూడుసార్లు గెలిపించిన ప్రజలకు ఇచ్చిన ఆత్మీయ కానుకలు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి నిజమైన సంక్షేమ ఫలాలు హుజూర్‌నగర్ ప్రజలకు చేరువయ్యాయి. ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు పూర్తయి హుజూర్‌నగర్ నసీబు మారింది. గడప గడపనూ సంక్షేమ పథకాలు పలకరిస్తున్నాయి. హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.60 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు, ఒక్కో మండలానికి రూ.30 లక్షలు నిధులు అంది వ్వడంతో ప్రతి గ్రామానికి, పట్టణానికి కొత్తరూపు వచ్చింది. మిర్యాల గూడ- కోదాడ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌లో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటైంది. హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ కావడంతో ఆర్డీవో కార్యాలయం వచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుతో కార్మికులకు మెరుగైన వైద్యం చేరువైంది. నూతనంగా నిర్మించిన బంజారాభవన్ గిరిజన బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రూ.1,639 కోట్లతో లిఫ్టులు ఏర్పాటు చేయడంతో నియోజవర్గంలో సాగునీటి స్థిరీకరణ జరిగింది. రూ.27కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాల మట్టం పెరిగింది. రూ.58.82 కోట్లతో మిషన్ కాకతీయ కింద 126 చెరువులు పునరుద్ధరించారు. రూ.5.66 కోట్లతో నూతన వంతెనలు నిర్మించారు. మన ఊరు- మన బడి కింద ఎన్నో పాఠశాలలు కొత్త హంగులు సంత రించుకున్నాయి. అవసరార్థులకు రూ.10.77 కోట్లు సీఎం సహాయ నిధి అందింది. దళితబంధు, రైతుబంధు పథకాలు జనజీవనాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దాయి. గురుకులాలు, కొత్త పాఠశాలలతో విద్యా వ్యవస్థ బాగుపడింది. ఘనంగా ప్రకటించిన హామీలను నెరవేర్చలేక తమను గాలికొదిలేసిన ఉత్తమ్‌కు మరోసారి ఓటమి తప్పదనీ, ఇచ్చినమాటకు కట్టుబడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన సైదిరెడ్డి విజయం తథ్యమనీ చెబుతున్నారు హుజూర్‌నగర్ ఓటర్లు.

# కులం, మతం చూసి గుణం చూసి ఓటేయ్యండి

## నా కులం అభివృద్ధి, నా మతం సంక్షేమం : మంత్రి కెటిఆర్



రాజన్న సిరిసిల్ల,అక్టోబర్27 : కేవలం ఎన్ని కలప్పుడు మాత్రమే ఓట్లు దండుకోవడానికే కులమతాల పేరుతో కొందరు నాయకులు ముందుకు వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కులం, మతం కాదు, గుణం చూసి ఓటెయ్యండి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం. నేను పని చేస్తాను అనుకుంటేనే నాకు ఓటెయ్యండి అని కోరారు. సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో యువకులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. సిరిసిల్ల చరిత్రలో మొదటిసారి 2014లో సిరిసిల్ల ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తనకో గుర్తింపు ఉందంటే, దానికి కారణం మీరే. పద్నాలుగు సంవత్సరాలుగా తన పనితీరు మీ ముందుంది. మీ తలరాత రాసుకునేది మీరే, దాన్ని మంచిగా ఉపయోగించుకొండి అని మంత్రి సూచించారు. 'ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అదే సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పండి. గతంలో సిరిసిల్లకు.. ఇప్పటి సిరిసిల్లకు తేడాను సోషల్ మీడియాలో ప్రచారం చేయండి. సిరిసిల్ల ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే, కాని ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో తెలపండి. నేతన్నా ఆత్మహత్య వద్దంటూ సిరిసిల్ల గోడలపై రాతలు ఉండేవి. సిరిసిల్లలో ఇన్ని విద్యా సంస్థలు వస్తాయని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకు లం దరూ సిరిసిల్ల, గజ్వేల్‌లోనే అభివృద్ధి అంటుంటే, సిరిసిల్ల నాయకులు మాత్రం సిరిసిల్లలో అభివృద్ధి ఏం లేదని అంటు న్నారు. కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాది స్తున్నాం. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓటుకు నోటు దొంగ ముఖ్యమంత్రి అవుతుండట, మెడమీద తల ఉన్నోడు ఎవడైనా ఇతడి చేతిలో రాష్ట్రాన్ని పెడతాడా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ దిక్కులేని స్థితిలో రాష్ట్రం ఇచ్చింది, కానీ ఇష్టపూర్వకంగా ఇవ్వలేదు. 55 ఏండ్లలో చేతకాలేదు కాని ఇప్పుడు అదిలేదు, ఇదిలేదు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. ఏ వారం, ఏ దేవుడు తప్పితే మీకేం తెల్వదు. రూ. 60 డిజీల్ ధరను రూ. 100, రూ. 70 రూపాయాల పెట్రోల్ ధరను 110 రూపాయాలు చేసినందుకు దేవుడా నరేంద్రుడు. ఎలక్షన్ అన్నపుడు ఆగంకాకుండా ఆచితూచి అడుగులు వేయండి. విజన్ ఉన్న నాయకుడు ప్రతిపక్షంలో ఒక్కడైనా ఉన్నాడా? ఇంటింటికి వచ్చి ఇది చేస్తాం, అది చేస్తాం అంటారు.. మాకు ముఖ్యమంత్రి కేసీఆర్, అన్న రామన్న ఉన్నాడని చెప్పండి' అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# కెసిఆర్ పాలనలో రైతాంగం ఎంతో ధైర్యం : వినోద్‌కుమార్



వరంగల్,అక్టోబర్27 : తెలంగాణ ఉద్యమానికి వరంగల్ కేంద్రంగా పనిచేసిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ సాధించామని తెలిపారు. 2009లో తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చిన కాంగ్రెస్ వెనక్కి లాక్కుందని విమర్శించారు. అప్పుడే తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఉంటే శ్రీకాంతాచారి లాంటి వాళ్లు ఆత్మబలిదానాలు చేసుకునేవారు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఆరూరి రమేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందింద న్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కర్ఫ్యూలు, 144 సెక్షన్లు లేవని చెప్పారు. హైదరాబాద్ న్యూయార్క్‌లా ఉందని సినీ నటుడు రజనీకాంత్ మెచ్చుకున్నారని గుర్తుచేశారు. పార్లమెంటులో ప్రతిరోజు తెలంగాణ ప్రగతి మార్మోగుతుందని చెప్పారు. కరోనా వల్ల మూడేండ్లపాటు రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. అయినా తెలంగాణ ఆర్థికంగా అగ్రగామిగా ఉందని ఆర్బీఐ చెప్పిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. మిషన్ కాకతీయతో చెరువు కట్టలకు రక్షణ ఏర్పడిందని, తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. భూగర్భ జలాల పెరుగుదల ఐఏఎస్ ట్రైనీలకు పాఠమైందని వెల్లడించారు. 24 గంటల నిరంతర విద్యుత్, రైతుబంధుతో, రైతుబీమాతో తెలంగాణ రైతులు భరోసాతో ఉన్నారని వెల్లడించారు. కేసీఆర్ బీమాతో పేదలకు ఇంట్లో ధీమా అని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల గోదావరి నది 250 కిలోమీటర్లు నిండు కుండా ఉందని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలి నాళ్లలో 7 వేల మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 26 వేల మెగావాట్లకు పెంచామని చెప్పారు. 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీలతో అదనంగా 10 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. ఈసారి భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# బంగారం పట్టివేత



సంగారెడ్డి,అక్టోబర్27 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల అధికా రులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. భారీగా నగదు, బంగారం, బంగారు, వెండి నగలు పెద్దమొత్తంలో పట్టుబడుతున్నాయి. శు క్రవారంఉదయంసంగారెడ్డి జిల్లాలోని ముంబై-హైదరాబాద్ 65వ నంబర్ జాతీయ రహదా రిపై చెరాగ్‌పల్లి శివారులో ఏర్పాటు చేసిన మాడ్గి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీ సులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమం లో ఓ కారులో తరలిస్తున్న 7కిలోల బంగారాన్ని (ఉనీ శ్రీట) గుర్తించారు.సరైన పత్రాలు చూపించక పోవడంతో దానిని సీజ్ చేశారు. పట్టుబడ్డ బం గారం విలువ రూ.4 కోట్ల 55 లక్షలు ఉం టుందని చెప్పారు. బంగారాన్ని గుజ రాత్ నుం చి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని చెప్పారు.

# తల్లికూడా వారసురాలే..

## మరణించిన కుమారుడి ఆస్తిలో తల్లికీ వాటా

## కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు

మద్రాస్,అక్టోబరు 27 : మరణించిన కుమా రుడి వారసత్వ ఆస్తిలో తల్లికీ హక్కు ఉంటుం దని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. కుమారుడి ఆస్తికి తల్లి కూడా వారసురాలు అవుతుందని, కాబట్టి అందులో ఆమెకు వాటా దక్కుతుందని తేల్చి చెప్పింది. కుమారుడి ఆస్తిలో తల్లికి వాటా ఉండదన్న జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీఎన్ సుశీలమ్మ అనే మహిళ దాఖలు చేసిన అప్పీలుపై విచారణ సందర్భంగా.. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హెచ్?పీ సందేశ్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సుశీలమ్మ కుమారుడు సంతోష్ మరణించే సమయానికే వారసత్వ ఆస్తిలో ఆమెకు వాటా లభించిందని ట్రయల్ సందర్భంగా డిఫెన్స్ న్యాయవాది వాదించారు. కాబట్టి ఆమెకు మళ్లీ ఆస్తిలో వాటా ఇవ్వడం సమంజసం కాదని పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆదేశాలను సవరించాల్సిన అవసరం లేదని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ వాదనలను హైకోర్టు తోసిపుచ్చింది. సంతోష్ ఆస్తిలో తల్లి కూడా వాటాదారు అవుతుందని స్పష్టం చేసింది. హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లి ఫస్ట్ క్లాస్ వారసురాలే అవుతుందని గుర్తు చేసింది. సెషన్స్ కోర్టు ఆదేశం లోపభూయిష్టంగా ఉందని వ్యాఖ్యానించింది. 'పిటిషనర్?కు భర్త ఉన్నా.. హిందూ వారసత్వ చట్టం ప్రకారం కుమారుడి ఆస్తిలో ఆమెకు వాటా దక్కుతుంది. ఆస్తిలో తల్లికీ సమాన హక్కు ఉంటుందనే అంశాలను ట్రయల్ కోర్టు పరిగణలోకి తీసుకోలేదు' అని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో సెషన్స్ కోర్టు తన ఆదేశాలను సవరించింది. సంతోష్ ఆస్తిలో సుశీలమ్మకు వాటా దక్కుతుందని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, తండ్రి ఆస్తిలో కుమార్తెకు వాటా ఉంటుందని గతంలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. 2005-హిందూ వారసత్వ (సవరణ) చట్టం ప్రకారం.. తండ్రి ఆస్తిపై కుమార్తెకు సమాన హక్కులు ఉంటాయని స్పష్టం చేసింది. తల్లిని సరిగా చూసుకోని కుమార్తెకు ఆమె ఆస్తిలో హక్కులు ఉండవని మద్రాస్ హైకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. తల్లి సంరక్షణను విస్మరించిన ఆమెకు ఆస్తి రిజిస్ట్రేషన్ చేయకూడదని రెవెన్యూ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది.



# తెలుగు రాష్ట్రాల్లో రసవత్తర రాజకీయాలు !

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. పరస్పర విమర్శలు, ప్రచారాలతో హోరెత్తుతోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాలుస్తోంది. రైతుబంధుపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు.. దానిపై మంత్రులు ఇతర నేతల విమర్శలతో మరింత వేడెక్కుతోంది. ఇక ఆంధ్రాలో ఎన్నికలకు ముందు వాతావరణం సాగుతోంది. పరస్పర విమర్శలు, ఆరోపణలతో ఇక్కడా రణక్షేత్రం నడుస్తోంది. అన్నింటికి మించి దివంగత ఎన్టీఆర్ తనయలు ఇద్దరూ ఎపి రాజకీయాల్లో తారాజువ్వల్లా దూసుకుని వచ్చారు. ఎపి బిజెపి అధ్యక్షురాలిగా పురంధేశ్వరి రాజకీయాలు చేస్తుంటే...నారా చంద్రబాబు నాయుడు జైలుకు పరిమితం కావడంతో ఆయన భార్య నారా భువనేశ్వరి నేరుగా రాజకీయాల్లోకి దిగారు. నిజంగా తన కూతుళ్లు ఇంతగా రాజకీయ పరిణతి చెందినవారని ఆనాడు ఎన్టీఆర్ ఊహించి ఉండరు. అలా అనుకుని ఉంటే చంద్రబాబు రాజకీయ జీవితానికి ఆనాడే తెరపడేది. తనకూతుళ్లనే ఆయన రాజకీయాల్లోకి తీసుకుని వచ్చి ఉండేవారు. కానీ అల్లుడు చంద్రబాబును నమ్మిన ఎన్టీఆర్ రాజకీయ కుట్రలకు బలయ్యారు. సొంత అల్లుడే కుట్రతో పదవీచ్యుతుడిని చేశారు. ఇప్పుడా పాపం పండిందా అన్నట్లుగా చంద్రబాబుకు కూడా జైలు జీవితం తప్పడం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఎందుకంటే తనకు రాజకీయభిక్ష పెట్టిన గురువు అద్వానీనే పక్కకు పెట్టిన ఘనుడు మన ప్రధాని మోడీ. రాష్ట్రపతిగా అవకాశం వచ్చినా ఇవ్వకుండా రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీకి దక్కాల్సిన గౌరవాన్ని దక్కకుండా చేశారు. దేశ రాజకీయాల్లో ఇదో చారిత్రక తప్పిదంగా, మాయని మచ్చగా నిలిచిపోనుంది. ఇకపోతే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం రంజుగా సాగుతోంది. జగన్‌ను ఎదుర్కొనే క్రమంలో ఎన్టీఆర్ కూతుళ్లు పోటీపడి విమర్శలకు దిగుతున్నారు. ఎపిలో మద్యం దుకాణాలు, బ్రీవరీజెస్‌పైనా, ఆర్థిక సమస్యలపైనా పురంధేశ్వరి ఆరోపణలు సంధించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వమే మద్యంలో భారీ స్కామ్‌కు పాల్పడుతోందని ఆమె ఆరోపణలు సంధించారు. కేంద్రానికి ఫిర్యాదు చేశారు. నాసిరకం మద్యం తయారీ నుంచి సరఫరా వరకూ వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి కుంభకోణానికి పాల్పడు తున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని పురందేశ్వరి సంచలన ఆరోపణలు చేశారు. మద్యం తయారీ డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్న వైసీపీ నాయకులు అందులో నాసిరకం మద్యాన్ని పిచ్చి బ్రాండ్లతో తయారు చేసి ప్రజల్ని దోచుకొంటున్నారని కేంద్రానికి ఫిర్యాదు చేశారు. తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం విధిస్తామని, మద్యం తయారు చేసినా, విక్రయించినా ఏడేళ్లు జైలుకు పంపుతామని మాటిచ్చిన జగన్ తన వారితోనే మద్యం తయారు చేయిస్తున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. ఇక చంద్రబాబు స్కిల్ కేసులో జైలుకు వెళ్లడంతో నారా భువనేశ్వరి కూడా రాజకీయ రంగంలోకి దిగారు. నిజం గెలవాలి కార్యక్రమంతో ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకుని యాత్రలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్‌లోని పౌరుషం, చంద్రబాబులోని క్రమశిక్షణెళి మన పోరాట ఆయుధాలని, వీటి ద్వారానే వైసీపీ అరాచక ప్రభుత్వం నుంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకోవాలని భువనేశ్వరి పిలుపిచ్చారు. నిజం గెలవాలి అంటూ కార్యక్రమంతో ఆమె మహాత్మాగాంధీ స్ఫూర్తితో పోరాటం చేస్తున్నామని.. ఆయన బ్రిటిషర్లపై పోరాటం చేస్తే, మనం స్వేచ్ఛ కోసం ఈ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. అందరం కలిసికట్టుగా నందమూరి పౌరుషం, చంద్రబాబు క్రమశిక్షణ తో స్వాతంత్యం÷-ర కోసం పోరాడదాం' అని తెలిపారు. చంద్రబాబును ఎన్నిరకాలుగా ఇబ్బందిపెట్టాలని చూసినా అదరడు. బెదరడని స్పష్టం చేశారు. తమ ఇంట్లో నలుగురం నాలుగు దిక్కులైపోయామని..

ఆవేదన చెందారు. ఇక వైసిపి కూడా సామాజిక యాత్ర పేరుతో యాత్రలకు బయలుదేరింది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిఎం జగన్ కూడా ఓ వైపు తాను అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. మరోవైపు చంద్రబాబు అవినీతి పాలన పైనా దుమ్మెత్తి పోస్తున్నారు. అక్రమంగా పోగేసుకున్నారని వెళ్లిన ప్రతిచోటా ప్రచారం చేస్తున్నారు. పనిలో పనిగా విమర్శలు గుప్పిస్తున్నారు. సామాజికయాత్ర పేరుతో జిల్లాల్లో యాత్రలకు వైసిపి శ్రీకారం చుట్టింది. ఏపీలో పేదల బతుకులు బాగు చేసిన ఘనత సీఎం జగన్ దేనని వైసీపీ నేతలు ప్రశంసించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వైసీపీ 'సామాజిక సాధికార యాత్ర' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైంది. మొత్తం 60 రోజుల పాటు మొత్తం 175 నియోజక వర్గాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. మొత్తంగా ఎపి రాజకీయాలు ఇలా సాగుతున్నాయి. ఇక ఎన్నికల వేళ తెలంగాణలో రైతుబంధుపై రచ్చ మొదలయ్యింది. ఎన్నికల సమయం లో దీనిపై నిషేధం విధించాలని కాంగ్రెస్ ఇసికి చేసిన ఫిర్యాదుతో రచ్చ మొదలయ్యింది. కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలకు ఈ ఫిర్యాదు ప్రబల నిదర్శనమంటూ బిఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగడంతో రాజకీయాలు వేడెక్కాయి. ఓ వైపు బిజెపి నుంచి నేతలు ఒక్కొక్కరే బయటకు జారుకుంటున్నారు. రాజగోపాల్ రెడ్డి కూడా పార్టీని వీడడంతో పార్టీ భవిష్యత్‌పై అనుమానాలు బయటుదేరాయి. మరోవైపు జనసేనతో బిజెపి కలసి పోరాడాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎపిలో టిడిపితో జనసేన పొత్తులు కుదుర్చుకున్నది. మొత్తంగా రాజకీయాల్లో పడి ప్రజల సమస్యలు వెనక్కి పోయినట్లే. అందరి లక్ష్యం ఎన్నికల్లో గెలవడం..అధికారం పొందడమే అన్నది జగమెరిగిన సత్యం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి విజ్ఞత ప్రదర్శిస్తారన్నది చూడాలి. అవే పార్టీలు..అవే సమస్యలు..అయినా ఓటర్లు తమ విజ్ఞతతో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిందే.

# నిబద్ధతకు ప్రతిరూపం రాఘవాచారి

### అక్టోబర్ 28... సంపాదక "చక్రవర్తుల" వర్ధంతి



నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, విలువలు, నిబద్ధతతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు, సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారు. రాఘవాచారి స్వస్థలం వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం. 1939 సెప్టెంబరు 10న ఆయన జన్మించారు. నిబద్ధతత, విలువలతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచారు. తెలుగు పబ్లిక్ రచయితల్లో నిరుప మానమైన మేధావి చక్రవర్తుల రాఘవాచారి, తెలుగు, ఇంగ్లీష్ సంస్కృత భాషల్లో పండితులు. పాత్రికేయుడు, సీనియర్ జర్నలిస్ట్. 1972 నుండి 2005 వరకు విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశారు. ఆయన మూర్తీభవించిన నిజాయితీ పరుడు. ఆయన వృత్తిలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అయిదో ఏటి నుంచి ప్రబంధాలు, ప్రాచీన కావ్యాలు రామాయణ మహా భారతాలు చదివారు.



ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నేర్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించారు. సంస్కృతం నేర్చు కోవడానికి ఆయనను ఆంధ్ర ప్రాంతంలోని పొన్నూరు పంపించారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతా పురం గ్రామంలో జన్మించిన రాఘవాచారి సికింద్రాబాద్ సమీపంలోని లాలాగూడ రైల్వే పాఠశాలలో 11వ ఏట అయిదో తరగతిలో చేరారు. 1953 నుంచి విశాలాంధ్ర చదవడం ప్రారంభించారు. నిజాం కళాశాలలో పి.యు.సి.లో చేరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం 6వ ర్యాంకు సాధించారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. కానీ ఇంజనీరింగు రెండో సంవత్సరంలోకి వచ్చేటప్పటికి ఆయనకు చదువు మీద ఆసక్తి తగ్గింది. వరంగల్ వెళ్లి బీఎస్సీలో చేరారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో చేరారు. కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసి అద్భుతమైన మెజారిటీతో గెలిచారు. పట్టభద్రుడైన తరువాత హైదరాబాద్ వచ్చి న్యాయశాస్త్రం చదివారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధిగా లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ చేశారు. అప్పుడు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లీష్ చదువుతున్న ఎస్. జైపాల్ రెడ్డి వంటి వారు తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేసినా రాఘవాచారి అఖండ విజయం సాధించారు. న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడైన తరువాత ఎల్.ఎల్.ఎం. చేశారు. 1969-71 మధ్య ఆయన ఢిల్లీ నుంచి వెలువడే వామపక్ష అనుకూల ఇంగ్లీష్ పత్రిక విలేకరిగా పని చేశారు. 1971లో ఆయన విజయవాడ వెళ్లి విశాలాంధ్రలో చేరారు. కొద్ది కాలానికే ఆ పత్రికకు సంపాదకుల య్యారు. 28 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర సంపాదకులుగా ఉన్నారు. ఆయన సంపాదకీయాలు సూటిగా, స్పష్టంగా ఉండేవి. స్పష్టత, సంక్షిప్తత ఆయన శైలి. 'తెలుగు పత్రిక పరిణామం – ప్రయోగాలు – ప్రయోజనం' అన్న వ్యాసంలో తెలుగు పత్రికా రంగంలో వాడే భాషా ప్రామాణీకరణ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. విజయ వాడ, ఇతర ప్రాంతాల.లోనూ ఉపన్యాసకుడిగా ఆయనను ఆహ్వానించే వారు. ఆయన మాటల్లో అడుగడుగునా వ్యంగ్యం తొణికిస లాడేది. ఆయన గొప్పవాడిగా కనిపించే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. మేధావిగా ఆయనకు ఎంత గుర్తింపు ఉన్నా ఎనిమిది పదుల వయసు నిండి నాకా, ఆయనతో మాట్లాడిన వారు ఎవరైనా ఆయన జ్ఞాన విస్తృతి చూసి ముచ్చట పడేవారు. నిబద్ధత కలిగి, విలువలకు జీవితాంతం కట్టుబడిన కమ్యూనిస్టుగా విజ్ఞానఖనిగా రాఘవాచారి పేరు గాంచారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివి. 30 ఏళ్ల పాటు విశాలాంధ్ర సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించిన రాఘవాచారి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులుగా సేవలందించారు. 1972లో విశాలాంధ్ర ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవాచారి 2005 వరకు కొనసాగారు. రాఘవాచారి, హైదరాబాదులోని ఒక హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ 2019, అక్టోబరు 28వ తేది తెల్లవారు జామున మరణించారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన చేసిన సేవను తెలుగు ప్రజలు ఎప్పుడూ గుర్తించుకునే, ఉదాత్తమైన వ్యక్తిత్వం ఉన్న రాఘవాచారి నిస్సందేహంగా మేధావి.

(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను** mantalukathalu@gmail.com **కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# దురాశ దుఃఖానికి చేటు



గోవిందు అనే పేదవాడు. ఒక గుడిసెలో ఒంటరిగా జీవించేవాడు. ఎంతో ప్రేమగా ఒక కోడిని సాధుకునేవాడు. తన అవసరాలు తీరడానికి ఏదో ఒక పని చేస్తూ ఉండేవాడు. ఒకరోజు తన పని ముగించుకుని సాయంత్రానికి ఇంటికి చేరుకున్నాడు. ఆరోజు ఏమి వండుకోవాలో ఆలోచిస్తూ, కోపంగా ఉన్నాడు.తన గుడిసె సమీపంలో తిరుగుతున్న కోడిని చూశాడు. దాన్ని చంపి తినాలనే కోరిక కలి గింది. వెంటనే దాన్ని పట్టుకుని చంప పోయాడు. అప్రమత్తమైన కోడి భయపడి ' నన్ను చంపవద్దు. నన్ను కాపాడగలిగితే నీకు సహాయం చేస్తాను. నన్ను వదిలివేయి ' అని దీనంగా బ్రతిమిలాడింది. కోడి మాటలకు గోవిందు హృదయం కరిగింది. కోడిని చంపడం ఆపాడు.

"నీవు నాకు ఎలా సహాయ పడగలవో ? చెప్పమని గోవిందు కోడిని అడిగాడు. నీవు నా జీవితాన్ని కాపాడితే ప్రతిరోజు నీకు ఒక బంగారు గుడ్డు పెడతాను ' అని కోడి అంది. దాని మాటలకు గోవిందు ఆశ్చర్యపోయాడు."నీ మాటలను నమ్మడం ఎలా?" అని గోవిందు కోడితో అన్నాడు. నేను "రేపటి నుండి బంగారు గుడ్డు పెట్టకపోతే నన్ను చంపు" అని కోడి నమ్మకంతో పలికింది. కోడి మాటల్లో ఏదో నిజం ఉందని గోవింద్ గ్రహించి దాన్ని వదిలేశాడు. బంగారు గుడ్డు కోసం ఎదురు చూడ సాగాడు. మరునాడు గోవిందు తన గుడిసె సమీపంలో కోడి పెట్టిన బంగారు గుడ్డును చూశాడు. "ఇది నిజమైన బంగారు గుడ్డా..? అని కాసేపు ఆలోచించి దాన్ని చేతిలోకి తీసుకున్నాడు. నీవు నిజంగా బంగారు గుడ్డు పెట్టావా అని కోడిని అడిగాడు". "నిజంగా నేను పెట్టినదే. రోజు ఇలాగే పెడతాను" అని కోడి చెప్పింది. ఆ మాటలకు గోవిందు చాలా సంతోషపడ్డాడు. విషయం బయటకు తెలియకుండా జాగ్రత్తపడ్డాడు. ఇక ఆ రోజు నుండి కోడి రోజుకొకటి బంగారు గుడ్డు పెట్టడం, దాన్ని గోవిందు అమ్ముకోవడం చేస్తుండేవాడు. కోడిని కూడా అత్యంత శ్రద్ధగా గోవిందు చూసుకునేవాడు. అనతి కాలంలోనే అతడు అత్యంత ధనవంతుడయ్యాడు. గోవిందు ధనవంతుడైన విష యం ఆ ఊర్లో కొద్ది కాలానికే అందరికీ తెలిసిపోయి ఆశ్చర్యపోయారు. ఎలా ధనవంతుడు అయ్యాడో తెలుసుకున్నారు. దురాశ కలిగిన కొందరు వ్యక్తులు ఒక రాత్రి బంగారు గుడ్లను అన్నింటినీ ఒకేసారి తీసుకోవాలనే ఆలోచనతో కోడిని చంపేశారు. ఇంకేముంది దాన్ని కడుపులో పక్వానికి రాని చిన్న చిన్న గుడ్ల పిండాలు కనిపించాయి. ఆశకు పోయి కోడిని చంపిన వాళ్ళను గోవిందు పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. రోజు బంగారు గుడ్డు పెట్టే కోడి లేనందుకు గోవిందు ఎంతగానో బాధపడ్డాడు.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

### బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు పురోగతి సాధ్యం

### కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి





ఆదిలాబాద్,అక్టోబర్27 : కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిచిందని కేంద్రమాజీమంత్రి, ఇరిగేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ వేణుగోపాలాచారి అన్నారు. పదేళ్లలో తెలంగాణ వ్యవసాయరంగ స్వరూపం మారిపోయిందన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని, తెలంగాణలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చారి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తోనే తెలంగాణ అద్భుతం గా అభివృద్ధి చెందుతున్నదని, కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకొచ్చి.. హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీరుస్తున్నామని మాజీమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత హైదరాబాద్ నగరం విద్యుత్, తాగునీరు, శాంతి భద్రతల వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించి వాటిని బలోపేతం చేయడంలో విజయం సాధించినట్లు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనీకతతో కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకువచ్చి హైదరాబాద్ నగర ప్రజల దాహర్తిని తీరుస్తున్నా మన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలన్నా.. అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. పనిచేసే ప్రభుత్వానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పన వేగంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. నగర ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశాన్ని తన వైపు తిప్పుకున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. మన కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి చూసి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల సమయంలో అనేక పార్టీల నాయకులు గ్రామాలకు వచ్చి అసత్య ప్రచారం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు పథకాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వటం లేదో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నది ఏకైక కేసీఆర్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సి నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ సర్కారు తిరిగి భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ప్రజలు అశ్వీదించి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకంలో ఇండ్లు కట్టుకునే వారికి తప్పక ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్‌లో కారుజోరు

నిజామాబాద్,అక్టోబర్ 27 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్‌లో జోష్ నెలకొంది. కామారెడ్డి బరిలో బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ పోటీకి దగడంతో ఇప్పుడు గతంలో ఎప్పుడూ లేని ఉత్సాహం కానవస్తోంది. కామారెడ్డి పోటీ ప్రభావం కాస్తా ఉమ్మడి జిల్లా అంతటా కానవస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గులాబీ పార్టీకి ముందునుంచీ కంచుకోటగా ఉంటూ వస్తోంది. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ గెలిచినా... బిజెపికి పెద్దగా ఎదుగుదల కానరాలేదు. బిఆర్ఎస్ ఎక్కడా తగ్గలేదు. అందుకు స్థానిక ఎన్నికలు కూడా రుజువు చేశాయి. ఆది నుంచి నేటి వరకు అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకే ఇక్కడి ప్రజలంతా జై కొడుతున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కనిపిస్తున్నది. కెసిఆర్ రాకతో రెట్టించిన ఉత్సాహంతో గులాబీ జెండాకు జిల్లాలో ప్రజామద్దతు వెల్లువెత్తు తున్నది. ఊరూరా అపూర్వ స్పందన లభిస్తున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సంఘాలకు సంఘాలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కారుకే మా ఓటు అని బహిరంగంగానే ప్రకటిస్తు న్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వయం గా గులాబీ దళపతి, సీఎం కేసీఆరే పోటీ చేస్తుండడంతో ఒక్కసారిగా పరిస్థితులు తారుమారు అయిపోయాయి. కామారెడ్డి మొదటి నుంచి బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అలాంటి గడ్డపై నుంచి స్వయంగా కేసీఆర్ వచ్చి పోటీ చేస్తుండడంతో ఉద్యమ కాలం నాటి సంగతులను ఇక్కడి ప్రాంత వాసులంతా గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్ర

ఆకాంక్షను నిలబెట్టడంలో ఉద్యమ కాలంలో కామారెడ్డి సైతం వేదికగా నిలిచింది. పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగడానికి ఈ ప్రాంతం వేదికైంది. నాడు కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజల మద్దతు పెద్ద ఎత్తున దక్కింది. ఇప్పుడు కూడా అదే స్థాయి లో ప్రజల మద్దతు ఉండబోతున్నది. ఇందులో భాగంగానే గ్రామాల్లో స్వచ్ఛం దంగా కేసీఆర్‌కు జై కొడుతూ కుల సంఘాల వారీగా తీర్మానాలు సైతం చేశారు. కేసీఆర్‌కే మూకుమ్మడిగా ఓట్లేసి గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ సైతం చేశారు. కారు జోరుకు కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే కుదేలయ్యా యని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఎన్నికల షెడ్యూల్ రాకమునుపు నుంచే ఎన్నికల కదనరంగంలో బిఆర్ఎస్ దిగి ప్రజల్లోకి వెళ్తున్నది. నిత్యం ప్రజల్లోనే ఉంటూ బీఆర్ఎస్ శ్రేణులంతా కారు గుర్తుకే ఓటేసే విధంగా ప్రజలను చైతన్యం చేస్తున్నారు. స్పీకర్ పోచయారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంతరెడ్డి లకు తోడుగా ఎమ్మెల్సీ కవిత కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీలు డీలాపడి పోయాయని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థు లంతా జోరుగా ప్రచార పర్వాన్ని చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సగం మంది అభ్యర్థులను కూడా ప్రకటించలేదు. కెసిఆర్ మీద ఎవరు పోటీ చేస్తారో కాంగ్రెస్, బిజెపిలు తేల్చుకోలేదు. అందరికన్నా ముందే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ పార్టీ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడకి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాల తీరుతో దిగువ శ్రేణి నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తున్నది. అక్టోబర్ 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కర పత్రాల రూపంలో ఇంటింటికీ బీఆర్ఎస్ కార్యకర్తలు చేరవేస్తున్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ గులాబీ దళం ముందుకు సాగుతున్నది. ఆసరా పింఛన్ల మొత్తం పెంపు, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.16వేలు, కేసీఆర్ బీమాప్రతి ఇంటికి ధీమా వంటి విప్లవాత్మకమైన పథకాలపై ఇప్పటికే జనాల్లో చర్చ చేస్తున్నారు. బీమా పథకంపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. మహిళా భృతి అంశంపైనా అనుకూలతలు ఏర్పడ్డాయి. మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఇక కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి విరామం లేకుండా ప్రజల మధ్యే తిరుగుతున్నారు. జుక్కల్‌లో హన్మంత్ షిండే, ఎల్లారెడ్డిలో జాజాల సురేందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలోనూ ప్రచార కార్యక్రమాలు వినూత్నంగా జోరుగా సాగుతున్నాయి. ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు గులాబీ పార్టీ విజయం కోసం జోరుగా ప్రచారం చేస్తున్నారు. వాహనాల ర్యాలీలతో పాటుగా సోషల్ మీడియాలోనూ జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై పెద్ద ఎత్తున ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేస్తూ ఇంటింటికీ కేసీఆర్ పరిపాలన గొప్పతనాన్ని వివరిస్తున్నారు. బా ల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే జోరుగా ప్రచా రం చేశారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మాతృవియోగం కలగడంతో కాసింత బ్రేక్ పడింది. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆయన భార్య ఫాతిమా ప్రచారం చేస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఎమ్మెల్యే బిగాల గణెశ్ గుప్తా డివిజన్ల వారీగా ప్రచారం

చేస్తుండడంతో పాటు కుల సంఘాలతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. నిజామాబాద్ రూరల్‌లోనూ జోరు కనిపిస్తోంది.

నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా నియమితులైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం ప్రజల్లోకి వెళ్తున్నారు. తనదైన శైలిలో ప్రసంగిస్తూ జాతీయ పార్టీల తీరును ఎండగడుతున్నారు.

# కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

## జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట అక్టోబర్ 27 (ప్రజామంటలు):** రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు పథకంపై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీ.. రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రాయడాన్ని నిరసిస్తూ జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో రైతులు మరియు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉత్తంకుమార్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట మండల జడ్పిటిసి డా. శ్రీరామ్ శ్యామ్, గ్రామ సర్పంచ్ జక్కన్న శ్రీలత సత్యనారాయణ,ఎంపిటిసి మర్రి మల్లేశం, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి సంపత్, ఉపాధ్యక్షులు సదానందం, కార్యకర్తలు యూత్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సైదాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** వే.సైదాపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సైదాపూర్ కొత్త బస్టాండ్ అవారణంలో ఘనంగా జరిగాయి. పి.వీ. రావు వ్యవస్థాపకులు, మాజీ మాల మహానాడు అధ్యక్షులు చిత్ర పటానికి మాల మహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోమాల మహానాడు వే.సైదాపూర్ మండల అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, బూడిద రాజు, ఉప అధ్యక్షులు దాసరి సందీప్, మండల యూత్ అధ్యక్షులు వేముల సురేష్, వేముల సాయి, బత్తుల జయపాల్ నలువల రవీందర్, బోనగిరి వీరయ్య, భూర్తుల తిరుపతి, బోనగిరి అనీల్, బండారి శరత్, మాడేపు రాహూల్, మద్దెల నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల తనిఖీలో రూ. 87,500 పట్టివేత

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బడ లింగాపూర్ గండి హనుమాన్ అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా కారులో రూ.87,500ల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగినది అని ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు.

# అభివృద్ధికి శ్రీకారం చుడతాను నన్ను ఆశీర్వదించండి

## అభ్యర్థి ధర్మపురి అరవింద్



**కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** పట్టణంలోని పీబీ గార్డెన్ లో నిర్వహించిన బీజేపీ బూత్ సమావేశంలో నియోజకవర్గం అభ్యర్థి ధర్మపురి అరవింద్ పాల్గొని కార్యకర్త లను ఉద్దేశించి ప్రసంగించారు. కొందరు నన్ను కోరుట్ల ఇలా పోటీ చేస్తావని, కోరుట్ల వాసిని కాదని నువ్వు ఎలా పోటీ చేస్తావు అని సోషల్ మీడియాలో నన్ను అంటున్నారని కేటీఆర్ సిరిసిల్లలో ఇలా పోటీ చేశాడని 'మా అమ్మమ్మ వాళ్ళ ఊరు కోరుట్ల అడ్డ, బంగారు గడ్డ అని 10 ఏళ్లు పాలించిన ఎమ్మెల్యే కోరుట్ల వాసి అని ఈమె అభివృద్ధి చేశాడని నేను ఇక్కడ పుట్టిన బిడ్డను కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరాయ అని నీళ్లు నిధులు నియామకాలు కేజీ టు పీజీ విద్య బోధనలు ఏమయ్యాయని 9 ఏళ్లలో కోరుట్ల అభివృద్ధికి దూరమైందని నేను ఎమ్మెల్యే అయ్యాక నెరవేరని పనులను రెండు నెలల కాలంలో పూర్తి చేస్తానని షుగర్ పార్టీని పునః ప్రారంభిస్తామని బిజెపి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బుల్డోజర్ తో కారును రోడ్డుపై పడగొడతామని కార్యకర్తలు ప్రజలు బిజెపిని గెలిపించాలని మా ప్రభుత్వం మాట మార్చేప్రభుత్వం కాదని ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని అబద్ధపు మాటలు చెప్పి సత్యాలు పలకడం కేసీఆర్ కే చెందుతుందని అరవింద్ అన్నారు జగిత్యాల బిజెపి అభ్యర్థి భోగ శ్రావణి మాట్లాడుతూ బీహార్ అంటేనే మో సపూరిత ప్రభుత్వమని టిఆర్ఎస్ మాటలు విని ఎవరు మోసపోవద్దని బీసీలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్లు ఇచ్చిందని ఎస్సీ ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాటమర్చిన ప్రభుత్వం బీ ఆర్ స్ అని మోడీ దేవుడు లాంటివాడని భోగ శ్రావణి అన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ సురభి నవీన్ మాట్లాడుతూ నేను బిజెపి పార్టీ మాటకు కట్టుబడి ఉన్నానని మోడీ దేవుడని నేను 16 నెలల నుండి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని నియోజక వర్గంలోని సమస్యలను నాకు తెలుసునని అందుకని ప్రజలు బిజెపిని గెలిపించి అభివృద్ధిని సాధించుకోవాలని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు గ్రామాల టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు, జై ఎన్ వెంకట్, సునీత, చంద్రశేఖర రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గడపగడపకు ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను

## ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**హుస్నాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను గడప గడపకు కార్యక్రమంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. అస్సన్ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అస్సన్ మాట్లాడుతూ.... ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇవేం క్రీడా ప్రాంగణాలు



**మెట్టుపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** నాలుగు గుంటల స్థలంలో రెండు బొంగులు పాతి, దానికి తెలంగాణ క్రీడా ప్రాంగణం అని తాటికాయంత అక్షరాలతో బోర్డు పెట్టినంత మాత్రాన అది క్రీడా ప్రాంగణం ఎలా అవుతుందని తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ ప్రశ్నించారు. మెట్ పల్లి కోర్టు పక్కన ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణానికి సంబంధించిన ఫోటో కాపీని శుక్రవారం స్థానిక విలేఖరులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఏ కొంత ఖాళీ జాగా కనిపించినా అక్కడ రెండు వేల రూపాయల విలువైన రెండు ఇనుప స్తంభాలు పాతాడం, దాన్ని క్రీడా ప్రాంగణం పేరిట అట్టహాసంగా ప్రారంభించడం, సంబరాలు చేసుకోవడం ఒక్క తెలంగాణ లో తప్ప మరే రాష్ట్రంలో కనిపించదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క పాఠశాలకి కూడా క్రీడా సామాగ్రి సరఫరా చేయకపోవడం, ఆటలు ఆడించకపోవడతో పాటు , క్రీడా ఉపాధ్యాయుల్ని కూడా నియమించలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ఇటీవల కోట్ల రూపాయల్ని వృధాగా ఖర్చు పెట్టిన తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉపయోగపడే క్రీడారంగానికి మాత్రం నిధులు ఎందుకు కేటాయించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రచార ఆర్భాటాన్ని మానుకుని క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లని అందించడంతో పాటు, ప్రతి గ్రౌండులో మౌలిక సదుపాయాల్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# మన ఆత్మీయుడు 'ఆది శ్రీను'

## ఆది శ్రీన్నన్నను ఆశీర్వదించండి

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు



**కోరుట్ల /కథలాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని తక్కల్లపెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ మన ఆత్మీయుడు ఎప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు ఆది శ్రీనును గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు ఈ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఎప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు ఈ నియోజకవర్గం లో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన నాయకుడని ప్రజలు అందరూ మార్పు కోరుకుంటున్నారు సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ లు అర్థమయ్యే విధంగా చెప్పితే తప్పకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపిస్తారని వేములవాడ నియోజకవర్గం లో ఆది శ్రీను గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగగౌడ్, రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ధమ్మా తిరుపతి రెడ్డి, బుపెల్లి సంజీవ్, బుపెల్లి గంగానర్సయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాలుగా నాతో ఉన్న కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

## ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం



**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్. అర్బన్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దలుగా కార్యకర్తలు తన వెన్నంటి ఉన్నారని. కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు. మెట్ట ప్రాంతం రైతులపై భారం పడకూడదని ఉచిత విద్యుత్ అందించడం తోపాటు విద్యుత్ బకాయిలు కూడ రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు పరిశ్రమలకు విద్యు త్ కోత పెట్టి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేసినమన్నారు. ఎన్టీఆర్‌ను చిత్తరంజన్ దాస్ ఓడించినట్లుగా కామారెడ్డిలో రెవంత్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను ఓడిస్తాడు అన్నారు. కామారెడ్డిలో ప్రతి ఓటరు ఓ కార్యకర్తగా మారి రెవంత్‌ను గెలిపిస్తారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు సానుకూలంగా ఉందన్నారు. 75 నుంచి 80 సీట్లు గెలుచుకుంటా మన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణలోపాలపై న్యాయవిచారణ చేపట్టి బాధ్యులను కటకటాల్లోకి నెట్టడం ఖాయమన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ పెంపు పేరుతో లక్ష 20 వేల కోట్లు తిన్న కమిషన్లను కక్కిస్తామని హెచ్చరిం చారు. మిషన్ భగీరథ కు రూ.40వేల కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్షా20 వేల కోట్లు ( మొత్తం లక్షా 60 వేల కోట్లు) కమీషన్ల కక్కుర్తికోసం తెలంగాణ ప్రజలపై కేసీఆర్ ఆర్థిక భారం మోపారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే "వరి" కి మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు లీటర్ పాలకు అదనంగా 7 రూపాయలు ఇస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి భాజపాలో చేరిన

# న్యాయవాది మ్యాదరి అశోక్



**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల్ ధరూర్ ఎంపీపీ కే.శే వనిత భర్త సీనియర్ న్యాయవాది మ్యాదరి అశోక్ జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్మోహన్, అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, అర్బన్ మండల ఇంచార్జ్ జున్ను రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజాం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల రక్తదాన శిబిరం

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్






**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఫ్లాగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమరులైన పోలీసు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డిఎస్పీ లు, సీఐ లు ,ఎస్ఐలు , సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తో పాటుగా కరీంనగర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మరియు స్థానిక బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది సహకారం పట్ల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, ఎంతోమంది వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవీరుల స్మారకార్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది, జిల్లాలోని యువకులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 60 సంవత్సరాల ఏఎస్ఐ చంద్రశేఖర్ రక్తదానం చేసినందుకు మరి అదేవిధంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన యువకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నటేశ్, కోటేశ్వర్, రమణమూర్తి, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ. లు వేణు, రామకృష్ణ, జానిమియా మరియు ఎస్.ఐ లు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్, బిఎస్ఎఫ్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# సిరికొండ గౌడ సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మాణం

## బీఆర్ఎస్ పార్టీ కే గౌడ కులస్తుల ఓటు





**కథలాపూర్/కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల సిరికొండ గౌడ సంఘ సభ్యులు రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంలో మా సభ్యులు అందరూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ నరసింహారావునే భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని తీర్మానం చేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ముఖ్య మంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి అనగా ఉచిత కరెంట్, షాది ముబారక్, కల్యాణ లక్ష్మి మరియు రైతు, దళిత బంధు ఈ విధంగా ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పనులు, అభివృద్ధి పట్ల ఆకర్షితులమై ఈ తీర్మానం చేశామని తెలిపారు. మరొక్కసారి కెసిఆర్ నే ముఖ్య మంత్రి గా చేయడమే కాకుండ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మి నరసింహరావును ఎమ్మెల్యేగా గెలిపించుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమం కథలా పూర్ మండల్ జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య-గంగాధర్, వర్ధినేని నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడీల గంగా ప్రసాద్, గ్రామ సర్పంచ్ గాండ్ల వీణ స్వామి, ఎంపీటీసీ దోప్పల హైమవతి జలంధర్ మరియు చీటీ విద్యా సాగర్ రావు, నాంపెల్లి లింబాద్రి, ఎండీ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు ఓటుతోనే బుద్ధి చెప్పుతాం

## గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్
## ఖతార్ వేదికగా ఒక్కటైన తెలంగాణ గల్ఫ్ సంఘాలు
## ఖతార్ కార్మికుల సంఘాల ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం
## గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఓటు రాజకీయ





**ఖతార్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** 15 లక్షల మంది గల్ఫ్ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని గురువారం రాత్రి ఖతార్ దేశంలో జరిగిన తెలంగాణ కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం అభిప్రాయపడింది. గల్ఫ్ కార్మికుల సమస్యలు, పరిష్కారాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్ లో ఉన్న కార్మికులు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డ వారు, గల్ఫ్ ప్రవాసుల కుటుంబ సభ్యులు ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అన్నారు. ఖతార్ లోని వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గల్ఫ్ బాధిత కుటుంబాలు, గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో కామారెడ్డి లాంటి ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో భారీగా నామినేషన్లు వేయించాలని అన్నారు సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ లాంటి గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ కార్మిక నాయకులు పోటీ చేయాలనే మరొక ప్రతిపాదన వచ్చింది. కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో గల్ఫ్ కార్మిక కుటుంబాలతో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని సమావేశం అభిప్రాయపడింది. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న తెలంగాణ బిడ్డలు వాట్సాప్, బోటిం, ఐఎంఓ, ఎఫ్బీ మెసెంజర్ లాంటి యాప్స్ ద్వారా తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి గల్ఫ్ సంఘాల అభ్యర్థులకు ఓట్లు వేయించాలని కోరారు. జీరో బడ్జెట్ నినాదంతో కార్పొరేట్ రాజకీయ వ్యవస్థను ఎదుర్కోవాలని కోరారు. గల్ఫ్ బోర్డు తో కూడిన ఎన్నారై పాలసీతో సాధనే తమ లక్ష్యమని, ఖతార్ లోని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు చెన్నవానేని తిరుపతి యాదవ్ తెలంగాణా గల్ఫ్ సమితి అధ్యక్షులు , మధు తెలంగాణ వెల్ఫేర్ అసోయేషన్ అధ్యక్షులు ఖాజా నిజమొద్దిన్, ఖతార్ జాగృతి అధ్యక్షురాలు నందిని, బిఆర్ఎస్ ఖతార్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అబ్బగౌని, దోహా తెలుగు సమితి అధ్యక్షులు పంచిత ధర్మరాజ్ యాదవ్ సుందరగిరి శంకర్ గౌడ్, తాల్లపెల్లి ఎల్లయ్య, గోలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**ధర్మపురి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి మోహన్ జోషి మరియు జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆద్వర్యంలో ధర్మపురి లోని స్థానిక శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్స్ నియోజకవర్గ స్థాయి బూత్ ఎజెంట్ల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ ఏజెంట్లు నిర్వహించవల్సిన విధులు మరియు నియోజక వర్గంలో పార్టీ గెలుపుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, ఎంపిటిసి తిరుపతి, సర్పంచ్ సత్యనారాయణ,మురళి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలి,వెల్గటూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, పెగడపెల్లి మండల యూత్ అధ్యక్షుడు అనిల్, ధర్మారం మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్, బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, గొల్లపెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, టౌన్ యూత్ అధ్యక్షులు తిరుపతి, టౌన్ అధ్యక్షులు మహేష్, అసెంబ్లీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు శ్రవణ్, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ, గిరిజన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న

# జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణ బివిఎన్ గార్డెన్స్ లో ఎస్టీ, గిరిజన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ ల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి రాజేశం గౌడ్. అనంతరం కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, మనోహర్ రెడ్డి, కేడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, గుర్రాల రాజేందర్ రెడ్డి, బాల ముకుందం, జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోలుముల రమణ, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, నియోజకవర్గ ఎస్టీ ప్రజా ప్రతినిదులు, బి అర్ ఎస్ ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అరవింద్ నియోజకవర్గ పర్యటన



**మెట్ పల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో ఎంపీ బిజెపి ధర్మపురి అరవింద్ కోరుట్ల నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్ట మొదటిసారిగా నియోజకవర్గ పర్యటన లో భాగంగా ముందుగా మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆయనను కలవడానికి వచ్చిన మెట్ పల్లి పట్టణ గ్రామీణ రైతులతో మాట్లాడారు. అనంతరం కోరుట్ల పట్టణంలో జరిగే కార్యక్రమానికి బయల్దేరారు. తనను కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా బిజెపి పార్టీ ఆదేశించిందని నా అమ్మమ్మ ఊరు కోరుట్ల ఇక్కడి నుంచి పోటీ చేయడము పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని కోరుట్ల నియోజకవర్గం ప్రజలు అండగా ఉంటారు. అన్ని విధాల సహకరిస్తారు. వారికి నేను సేవ చేయాలనే ఉద్దేశంతో మీ ముందుకు వచ్చానని మీ సహకారంతో రెండు పట్టణాలు నియోజకవర్గ మండలాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అదేవిధంగా నియోజకవర్గ రైతులకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, సురభి నవీన్ రావు, జేఎన్ వెంకట సునీత, గుంటుక సదాశివ్, నవీన్, మర్రి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి చేరిన బిజెపి నాయకులు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మండల పరిధిలోని కోమటి కొండాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ నుండి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇట్టేడి చిన్నయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోమటి కొండాపూర్ లో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. పత్తి రెడ్డి, రాజారెడ్డి, రెబ్బాసి భరత్, రంజిత్, వినోద్, శీను, వేణు తదితరులు చేరడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ మండల బూత్ స్థాయి సమావేశం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ మండల బూత్ స్థాయి సమావేశంలో పాల్గొని మండల సర్పంచులకు ఎంపీటీసీ లకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన గౌరవ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# కరాటేలో ప్రథమ స్థానంలో బి. జశ్వంత్

**మెట్ పల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జరిగిన ఎస్.జి.ఎఫ్. లో మెట్ పల్లి చెందిన కరాటే విద్యార్థులు 9 మంది పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో బి. జశ్వంత్ గెలుపొందడం జరిగింది. ద్వితీయ స్థానంలో ఎస్.హర్షిని, ఎం. నిఖిల్, బి. రేవంత్, వి. శ్రీవాస్తవ్. గెలుపొందడం జరిగింది. ప్రథమ స్థానంలో గెలిచిన బి . జస్వంత్ ఈ ఆదివారం జరిగే ఉమ్మడి జిల్లా ఎస్.జి.ఎఫ్. లో పాల్గొంటాడు. అని కరాటే మాస్టర్ తెలిపారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు



**మహాదేవపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఇద్దరు వార్డు సభ్యులు భీముని వెంకటస్వామి 14 వార్డు సభ్యురాలు రెబ్బ అనిత ప్రదీప్ దడిగల రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నేన్నెల గట్టయ్య కాళేశ్వరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు వార్డ్ మెంబర్స్ పిట్టల సోనీ, సత్యం, బందెల సురేష్, మాజీ వార్డ్ నెంబర్ నబీ ని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపీపీ బి రాణి బాయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ మేసినేని రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, ప్రధాన కార్యదర్శి శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ శాసనసభ్యులు వోడీతల సతీష్ కుమార్ మరియు మాజీ మంత్రి హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఎల్కతుర్తి మండలం వీరనారాయణపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు శరభందరాజుతో పాటు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన యువ నాయ కులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న వోడీతల సతీష్ కుమార్ గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్తు ఉంటుందని పార్టీకి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని రాబోవు రోజుల్లో సతీష్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారు గొర్రె శరభందరాజు చదిరం సంగీత్, కిరణ్, జానీ గొర్రె సారయ్య, భాష, బత్తిని శ్రీనివాస్ చదిరం నరేష్, సమ్మయ్య, అజయ్, విష్ణు గొర్రె ప్రవీణ్ రాజు, మంద రంజిత్, చదిరం విజయ్, నార్లగిరి ఎల్లస్వామి, జన్ను తేజ, చదిరం శ్రీనివాస్, లోకిని రమేష్, గొర్రె కుమారస్వామి, చదిరం స్వామి, తిరుపతి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, వీర నారాయణపురం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై...

# గులాబీ గూటికి చేరుతున్న యువత



**కోరుట్ల/కథలాపూర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన కథలపూర్ యువకులు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వినోద్ కుమార్, అరుణ, చల్మెడ కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందంటూ యువకుల వ్యాఖ్య. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యే గులాబీ గూటిలో చేరుతున్నామని, బి.ఆర్.ఎస్ పార్టీతోనే, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం తమకు ఉందని కథలపూర్ మండల కేంద్రానికి చెందిన రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు స్పష్టం చేశారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ఆకర్షితులై శుక్రవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జ్ బోయినిపల్లి వినోద్ కుమార్ సమక్షంలో, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఆధ్వర్యంలో రెడ్డి సంఘం యువకులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, ఉద్యోగులు, యువ రైతులు సుమారు 50మంది బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వినోద్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరిన యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం శ్రమించాలని కోరారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ 2000 సంవత్సరం తర్వాత జన్మించిన తాము, ఉద్యమ కాలంలో బడి పిల్లలుగా ఉన్నామని, ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని గమనించుకుంటూ ఎదిగామని, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులమై ఇప్పుడు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించుకునే క్రమంలో బి.ఆర్.ఎస్ కుటుంబంలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని, ఈ పరిణామం తమలాంటి యువకులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పార్టీలో నూతనంగా చేరిన తాము వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేస్తామని, వేములవాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా రెపరెపలాడేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తనయుని గెలుపు కోసం తల్లి సరోజనమ్మ ప్రచారం..



**మెట్ పల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి కల్వకుంట్ల సరోజినమ్మ తనయుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తరపున కారు గుర్తుకు ఓటు వేసి కుమారుడు కల్వకుంట్ల సంజయ్ ని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచి నియోజకవర్గానికి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసిన విద్యాసాగర్ రావని ఇప్పుడు తన కుమారుడిని గెలిపించి మరింత నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యానారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ కొమిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, వజ్జల బుచ్చిరెడ్డి, మన్నే ఖాన్, మార్గం లక్ష్మి హనుమాన్లు, చర్ల పెల్లి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, సారధి గౌడ్, హలీం, రాయల్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (28-10)_times of varha main (13-2).qxd 10/28/2023 12:01 AM Page 6



## రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం



**ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ సూచన మేరకు రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ రైతు బంధును నిలిపివేయాలని ఈసి కి ఫిర్యాదు చేశారు. కావున బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మేకల స్వప్న హాజరయ్యారు ఈరోజు ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల కోసం రైతుబంధు రైతు బీమా పంట రుణమాఫీ పథకాలు అమలు చేస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే రైతులకు భరోసా కర్ణాటకలో రైతులకు వ్యవసాయానికి రోజుకు 24 గంటలు విద్యుత్తు ఇస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గంటల కరెంటు కూడా సరిగ్గా ఇవ్వలేని దురదృష్టపు ప్రభుత్వంగా మారిపోయిందని రైతుల పట్ల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తరు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిషాల వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, మండల కార్యదర్శి జడ్సన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్, మండల సీనియర్ నాయకులు దేవేందర్ రావు, సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, కమ్రుద్దీన్, సాంబమూర్తి గౌడ్, సంపత్ రావు, సూరయ్య, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, అంబాల రాజ్ కుమార్, సాంబరాజు, కార్తీక్, మురళి స్వామి తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ లావణ్య దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వారిని ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ

# విద్య, వైద్యం, ఉపాధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల తలరాత మార్చబోతున్నాం**

**కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశాం**

**రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే కు మంత్రి పదవి**

**ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు**



**చిగురుమామిడి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇంఛార్జి క్రిస్టోఫర్ తిలక్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గోపినాథ్ పలనీ అప్పన్, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి క్రిస్టోఫర్ తిలక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బూతు స్థాయి ఇంఛార్జిలు గ్రామ శాఖ అధ్యక్షులకు ఆరు గ్యారంటీల గురించి పార్టీ గెలుపు గురించి దిశ నిర్దేశం చేశారు. రాబోయే 35 రోజుల్లో తెలంగాణ తలరాతను మార్చబోతున్నాం అని అన్నారు. ఈ మధ్య కాలంలో ఒక సర్వే రిపోర్ట్ ద్వారా మీడియా ముఖంగా తెలిసింది కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, తెలంగాణ గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అరాచకాలకు చరమగీతం పాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల నేపథ్యంలోనే ప్రజలను మభ్యపెట్టడానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కేసీఆర్, నరేంద్ర మోడీ ఈ ఇద్దరు ప్రజలను పథకాల పేరుతో ఊరిస్తున్నారని, రోడ్లు ప్రాజెక్టులు సాగునీరు పేరుతో దోచుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నక్సలిజం తగ్గిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు చేశారని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు కవిత కుటుంబాల్లో జరిగింది. హైదరాబాద్ పట్టణంలోనే జరిగింది తప్ప జిల్లాల్లో అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచే అధిక సీట్లలో హుస్నాబాద్ నియోజకవర్గం భారీ మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. కేసీఆర్ సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నుండే కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపు చూడబోతున్నామని అన్నారు. బూతు స్థాయిలో ఒక్కొక్క టీమ్ గా ఏర్పడి మండలంలోని అన్ని గ్రామాలలో బూతులలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల ఇంచార్జ్ ఎస్.ఎల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి భారతీ దేవి, మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు యం.డి షాబొద్దీన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు ఠాకూర్, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణు నాయకులు మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు అందే సురేష్ పూదరి వేణు, బోయిని నరేష్, గట్టు ప్రశాంత్, పరశు రాములు వంగ కనకయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌కు చేరిన సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ పంచాయతీ

**లోకల్ నేతలకే టిక్కెట్ ఇవ్వాలని పార్టీ శ్రేణుల ఆందోళన**



**సనత్ నగర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ పంచాయతీ గాంధీ భవన్ కు చేరుకుంది. సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ ను స్థానిక నేతలకే ఇవ్వాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు, మహిళా కార్యకర్తలు గాంధీ భవన్ కు వెళ్ళి, అక్కడ ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. నాన్ లోకల్స్ కు హఠావో...సనత్ నగర్ కాంగ్రెస్ కో బచావో..అంటూ నినాదాలు చేశారు. ఇప్పటికే డా.కోట నీలిమా కు సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ ను కేటాయిస్తూ, ఆమె పేరును అధిష్టానం ప్రకటించింది. మాజీ సీఎం, గవర్నర్ దివంగత మర్రి చెన్నారెడ్డి మనవడు, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి సైతం సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ ను ఆశించారు. ఈ క్రమంలో గత కొన్నేండ్ల తరబడిగా స్థానికంగా నేతలు ఉండగా, వారికి కాదని, నాన్ లోకల్ వారికి టిక్కెట్ కేటాయించడం ఏమిటని బేగంపేట సీనియర్ కాంగ్రెస్ నేతలు ఇబ్రహీం పటేల్, శంషుద్దీన్ అడ్డు లు ప్రశ్నించారు. తాము స్థానిక మహిళా కార్యకర్తలతో కలసి వాహనాల్లో గాంధీ భవన్ కు వెళ్తుంటే కొందరు నీలిమా మద్దతుదారులు మహిళా కార్యకర్తలను అడ్డుకొని, బెదిరించారని వారు వాపోయారు. కూకట్ పల్లి కి చెందిన వ్యక్తిని తీసుకొచ్చి, బేగంపేట కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించడం సరికాదని, స్థానిక డివిజన్ కు చెందిన వారిని కాదని, బయట వారికి పదవులు ఇవ్వడంఏమిటని, ఇబ్రహీం, శంషుద్దీన్ లు ప్రశ్నించారు. ఎమ్మెల్యే కాకముందే ఇలా దౌర్జన్యాలు చేస్తే, గెలిచాకా పరిస్థితి ఎలా ఉంటుందో నని వారు పేర్కొన్నారు. స్థానికులకు టిక్కెట్ ను ఇస్తే గెలిచినా, ఓడినా పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటారని, నాన్ లోకల్ వారికిస్తే, తమ భవిష్యత్ ఏమిటని వారు ప్రశ్నించారు. ఇంకా బీ ఫారం ఇవ్వనందున, ఇప్పటికైన పార్టీ అధిష్టానం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని, సనత్ నగర్ లోకల్ కు చెందిన వారికే కాంగ్రెస్ టిక్కెట్ ను ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మొద్దు

**మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్**



**సనత్ నగర్ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** ఎన్నికల సమయంలో మాయమాటలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని భోలఖ్ పూర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్లన్న దేవాలయం నుండి పాదయాత్రను ప్రారంభించి ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుస్తూ మేకల మండి ప్రభుత్వ పాఠశాల వరకు ఈరోజు ప్రచారం కొనసాగింది. హరిజన బస్తీ, మేకల మండి ప్రభుత్వ పాఠశాలల వద్ద స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లకోసం గద్దల్లా వాలిపోతారని, ఎన్నికల అనంతరం అడ్రస్ ఉండరని విమర్శించారు. మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అత్యధికంగా నిరుపేదలు నివసించే హరిజన బస్తీలో అర్హులైన దళిత బంధు, పక్కా ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం క్రింద 3 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. పేదల పాలిట గుదిబండ గా మారిన 1200 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలెండర్ ను 400 రూపాయలకే అందించడం జరుగుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని వారికి కూడా వస్తాయని, ఇప్పటికే లక్ష ఇండ్లు నిర్మించి 70 వేల ఇండ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఇంకో 30 వేల ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం నిర్మిస్తదని ప్రకటించారు. జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని, నవంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికలలో మరోసారి కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ సావిత్రి, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్, లక్ష్మీపతి, మహేందర్, శ్రీరాములు, లక్ష్మి, అనితా రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయం మూసివేత

**భీమదేవరపల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు):** చంద్రగ్రహణం నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 1:30 గంటల నుండి కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్ రావు, ఆలయ అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 29 వ, తేదీన ఉదయం మహా సంప్రోక్షణ, శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు అభిషేకముల అనంతరం అర్చనలు, అభిషేకములు, ఇతర ఆర్జిత సేవలు యధావిధిగా ప్రారంభమవుతాయని తెలిపారు.

## వ్యాన్ ఢీ కొని సైకిలిస్ట్ మృతి



**కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని వేములవాడ వెళ్లే దారిలో ఒక వ్యక్తి సైకిల్ పై వెళుతుండగా బియ్యం లోడుతో వెళుతున్న వ్యాన్ ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ సుహాసిని

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ మండలం షామీర్ పేట్ గ్రామంలో వానాకాలం 2023 -24, సంవత్సరానికి సంబంధించి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నుండి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని తేమశాతం 17% ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఎం రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.



## జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు పకడ్బందీగా నిర్వహించాలి

**కొడకండ్ల మండలంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**




**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జనగామ జిల్లా, కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న పోలింగ్ కేంద్రం నెంబర్, 121, 122, 123, 124, మొండ్రాయి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రం నెంబర్, 174, 175, 176 కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, విద్యుత్తు, టాయిలెట్స్, ర్యాంపు, కావలసిన ఫర్నిచర్ తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అనంతరం మొండ్రాయి గ్రామంలో జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును తనిఖీ చేసి సీసీటీవీలను, రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పకడ్బందీగా వాహనాల తనిఖీ నిర్వహించాలని పూర్తి వివరాలు నమోదు చేయాలని నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్, తహసిల్దార్ అంజయ్య, తదితరులు ఉన్నారు.

**సైదాపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన**

## హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్



**సైదాపూర్ అక్టోబర్ 27 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు అత్యధిక నిధులు ఇచ్చాం సైదాపూర్ మండలం వెన్నపల్లి, లస్మన్నపల్లి, అరేపల్లి, సోమారం గ్రామపంచాయతీ అలాగే అనుబంధ గ్రామాలు బూడిదపల్లి, గేరేపల్లి, పసికపల్లి, ఎక్లాస్ పూర్, దుద్దేనపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు మహిళల కోలాటంతో, డప్పు చప్పులతో, ఒగ్గుడోలులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రతి గ్రామానికి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని, 2023 టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు ప్రజలందరూ చప్పట్లతో సతీష్ కుమార్ ను అభినందించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి గ్రామం యొక్క అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు.

## నేడే రాహుగ్రస్త చంద్ర గ్రహణం



**కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజామంటలు):** 28వ తేదీ అర్ధ రాత్రి 1-05ని లకు రాహు గ్రస్థ చంద్ర గ్రహణం ఏర్పడుతుందని దీని ప్రభావం మన దేశం లో ఉంటుందని డీడీఎన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మహేంద్ర చారీ తెలిపారు. గ్రహణం పుణ్య కాలం రాత్రి 1-37ని ముగుస్తుందని, శనివారం సాయంత్రం 6-00 గంటల వరకే భోజనాలు పూర్తి చేసుకోవాలని. అశ్విని నక్షత్రం, మేష, వృశ్చిక, సింహ రాషుల వారు ఈ గ్రహనాన్ని చూడకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో అల్వాలా ఆత్మరాం, దేషముఖ్ ఫణింద్ర శర్మ, శ్యామ్ శర్మ, శంకర్ శర్మ లు పాల్గొన్నారు.

## పొన్నాలను కలిసిన కమ్మరి సంఘం నాయకులు



**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్యని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుమ్మరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగు తల యాదగిరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుమ్మర్ల సమస్యలపై జనగామ పట్టణ కేంద్రంలో కుమ్మర్లకు కేటాయించిన రెండు ఎకరాల స్థలం గురించి వివరించారు. గతంలో కుమ్మరి కులస్తులకు కేటాయించి స్థలం మళ్ళీ కుమ్మర్లకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై లక్ష్మయ్య సానుకూలంగా స్పందించారు. పొన్నాలను కలిసిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ ఉద్యమకారుడు ఆరెకటిక సంఘం నాయకుడు గోగి కార్ నందీశ్వర్ తదితరులు ఉన్నారు.



జనగామ నియోజకవర్గంలోని కొమురవెల్లి మండలం లోని వివిధ గ్రామాలలో విస్తృత ప్రచారం చేసిన బి ఆర్ ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

# పోలీస్ సంస్మరణ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

## ఎస్పి సంప్రీత్ సింగ్



**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :** పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణ భాగంగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం"పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 వరకు వివిద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వాటిని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

### పోలీసులకు వ్యాసరచన పోటీలు:

కేటగిరి-1: కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు పని - జీవిత సమతుల్యత. కేటగిరి-2: ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు సమాజం లో లింగ సమానత్వాన్ని కాపాడడం లో పోలీస్ పాత్ర. అనే అంశాల మీద పోలీసులకు వ్యాసరచన పోటీలు 28 అక్టోబర్ 2023 రోజున నిర్వహించబడతాయని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం: పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన విధ్యార్థిని, విద్యార్థులకు జిల్లా ఏ.ఆర్ హెడ్ క్వాటర్ లో మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని 30 అక్టోబర్ 2023 రోజున నిర్వహించడం జరిగిందన్నారు. సైకిల్ ర్యాలీ అమరవీరుల సంస్మరణ సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ఈ నెల 31 వ తేది నాడు ఉదయము 07 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల పట్టణం లోని ఓల్డ్ బస్ స్టాండ్ నుండి న్యూ బస్ స్టాండ్ మీదుగా కరీంనగర్ పాల డైరీ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మీదుగా నూతన జిల్లా పోలిస్ కార్యాలయం వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో పోలీసులతో పాటు అధిక సంఖ్యలో యువత ,విద్యార్థులు పాల్గొని సైకిల్ ర్యాలీ ని విజయవంతం చేయాలని సూచించారు.

## జనగామ జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల అధికార ప్రతినిధిగా రావెల రవి నియామకం



**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పర్యవేక్షణకు గాను టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల అధికార ప్రతినిధిగా రావెల రవిని భారత రాష్ట్ర సమితి జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి నియామకం చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 2024 నిర్వహణ నిమిత్తం జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గం రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఈవిఎం, బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్ అండ్ వివి పార్ట్స్ పనితీరును పరిశీలించుట, ఈవీఎం గోడౌన్ల పర్యవేక్షణ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎన్నికల విభాగంతో అనుసంధానమై పనిచేయుటకు జనగామ జిల్లా అసెంబ్లీ ఎన్నికలు, జరగునున్న పార్లమెంటు మున్సిపల్ జడ్పిటిసి ఎంపీటీసీ గ్రామపంచాయతీ వివిధ విభాగాల ఎన్నికల అధికార ప్రతినిధిగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసీఆర్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు దిశ కమిటీ సభ్యులు రావెల రవిని ఎన్నికల అధికార ప్రతినిధిగా నియమించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాకాల సంపత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరికి రావెల రవి ధన్యవాదాలు తెలిపారు.

# ఈ ఏడాది ప్రపంచకప్ గెలిచేది భారత జట్టే

## ప్రపంచకప్ విజేతపై మహేంద్ర సింగ్ ధోనీ జోస్యం

భారత జట్టు నాయకత్వంలో ఈ ఏడాది ప్రపంచకప్ జరుగుతోంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు ప్రయాణం అద్భుతంగా ఉంది. ఆడిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించిన ఏకైక జట్టుగా టీమిండియా నిలిచింది.ఇప్పటి వరకు ఏ జట్టు నుంచి భారత జట్టు ఓటమి చవిచూడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత జట్టు తన తదుపరి మ్యాచ్‌ని 29న డిఫెండింగ్ ఛాంపియన్‌తో పాటు ఈ ప్రపంచకప్‌లో బలహీనంగా కనిపిస్తున్న ఇంగ్లండ్‌తో ఆడాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌లో 2011లో భారత జట్టును ఛాంపియన్‌గా నిలిపిన దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ.. ప్రపంచకప్ విజేతపై జోస్యం చెప్పుకొచ్చాడు. ప్రస్తుత ప్రపంచకప్ సీజన్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా దూసుకుపోతోంది. ఆస్ట్రేలియాను ఓడించి భారీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన భారత జట్టు, ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్, పొరుగు దేశం పాకిస్థాన్‌ను ఓడించి మిలియన్ల మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఆ తర్వాత కూడా భారత జట్టు ఆగలేదు.. బంగ్లాదేశ్‌పై, 20 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌పై ప్రపంచకప్‌లో భారత జట్టు విజయాల కరువును ముగించింది. కాగా, భారత జట్టు ఆటతీరుపై మహేంద్ర సింగ్ ధోనీ ఓ పెద్ద విషయం చెప్పుకొచ్చాడు.



# ఇంగ్లండ్ తో మ్యాచ్‌లో పాండ్య బరిలోకి దిగేనా ?



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం విషయంలో ఆందోళన చెందుతోన్న క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. చీల మండ గాయంతో బాధపడుతున్న పాండ్యా వీలైనంత త్వరగా బరిలోకి దిగనున్నడని, సెమీస్‌లోపే అతను జట్టుతో కలుస్తాడని నేషనల్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సీఏలో చికిత్స తీసుకుంటోన్న పాండ్యా మరో రెండు రోజుల్లో ట్రైనింగ్ మొదలు పెట్టే అవకాశమున్నట్లు తెలిసింది. ఇంజెక్షన్లతో పాండ్యాను త్వరగా కోలుకునేలా చేయవచ్చు. అయితే వరల్డ్ కప్‌లో భారత్ సెమీస్ బెర్తును ఖరారు చేసుకుంది. కాబట్టి పాండ్యా సహజంగానే కోలుకునేలా ట్రీట్మెంట్ ఇస్తున్నాం. ఈ వారాంతంలోనే అతను తన ట్రైనింగ్ను ప్రారంభిస్తాడు' అని నేషనల్ మీడియా పేర్కొంది. దీంతో టీమిండియా ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. కాగా బంగ్లా దేశ్ తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తూ గాయ పడ్డాడు పాండ్యా. గాయం తీవ్రత ఎక్కువగా ఉండడంతో న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో మహ్మద్ షమీ, సూర్య కుమార్ యాదవ్ జట్టులోకి వచ్చారు. ఆదివారం (అక్టోబర్ 29) న ఇంగ్లండ్ తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడని వచ్చాయి. అయితే టీమిండియా దాదాపు సెమీస్ చేరడంతో పాండ్యా విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సెమీస్ మ్యాచ్‌లకు చాలా సమయం ఉండడంతో అతను పూర్తిగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించేవరకు ఆడనివ్వకపోవడమే మంచిదంటున్నారు. అయితే నాకౌట్ మ్యాచ్‌లకు పాండ్యా కచ్చితంగా అందుబాటులోకి వస్తాడని తెలుస్తోంది. కాగా ప్రపంచకప్-2023లో హార్దిక్ పాండ్యా బ్యాట్‌తో రాణించడంతో పాటు కీలక సమయాల్లో వికెట్లు తీస్తున్నాడు. దీంతో సెమీస్ లోపు అతని విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఇక భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో ఇంగ్లండ్ తో తలపడనుంది. ఆదివారం లక్నో వేదికగా జరిగే ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే అక్కడకు చేరుకుంది భారత జట్టు. ఇవాళ్టి నుంచి ప్రాక్టీస్ ప్రారంభించనుంది. మరోవైపు ఇప్పటికే టోర్నీ నుంచి ఇంగ్లండ్ జట్టు దాదాపు నిష్క్రమించింది. అయితే ఇంగ్లిష్ టీమ్‌పై ఎలాంటి అంచనాలు లేకపోవడంతో ఆ జట్టు ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడే అవకాశముంది. కాబట్టి ఇంగ్లండ్ మ్యాచ్ విషయంలో భారత జట్టు అప్రమత్తంగా ఉండాలని క్రికెట్ నిపుణులు సూచిస్తున్నారు.


## టీటీడీపీ జనగామ నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ కొరకు సీసా శ్రీధర్ గౌడ్ దరఖాస్తు



**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ జనగామ నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్ కొరకు హైదరాబాద్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు బక్కాని నర్సింహులు, టీటీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారం కృష్ణమాచారి ఆధ్వర్యంలో జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి సీసా శ్రీధర్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం సీసా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.... తన దరఖాస్తును అదిష్టానం పరిశీలించాలని, జనగామ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం తన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా తెలుగుదేశం నాయకులు బైరు బాబు, ఎండి ఇక్బాల్, గడ్డం క్రిష్ణ, చెప్పాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జంగ వీరయ్య కుమార్తె చదువుకై ఆర్థిక సాయం

**జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ దివంగత కవి జంగ వీరయ్య కుమార్తె వీరవైష్ణవి చదువు కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తరిగొప్పుల గ్రామానికి చెందిన కవి వీరయ్య గత మే నెలలో అకాల మరణం చెందారు. జనగామ ప్రాంతంలోని వివిధ కళా సాహిత్య సంఘాలు రాష్ట్రంలోని ఇతర సాహిత్య సంస్థలు వీరయ్య కుటుంబానికి ఇతోదిక సాయాన్ని అందిస్తున్నాయి. ఈ క్రమంలో శ్రీనివాస్ వీరవైష్ణవి చదువు కోసం ప్రతి సంవత్సరం 5 వేల రూపాయల చొప్పున సాయం చేస్తానని ప్రకటించి శుక్రవారం తమ ఔదార్యాన్ని చాటు కున్నారు. ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న వీర వైష్ణవి చదువు ఆగిపోకుండా ప్రోత్సహించాలని ఉద్దేశంతో తాను ముందుకు వచ్చానని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరసం జిల్లా అధ్యక్షుడు పానుగంటి రామమూర్తి, ఉపాధ్యాయులు బానోత్ రవీందర్, హిమబిందు, షఫీ మహమ్మద్, అబిద్ హుస్సేన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com